# శిష్యత్వపు మొదటి పాఠములు

## పీఠిక:-

యేసుక్రీస్తు ఎవరు ? ఒకవేళ నీవు క్రొత్తగా క్రైస్తవుడవైనా లేక ఎవరైనా ఒకరు క్రైస్తవ్యాన్ని గూర్చి తెలుసుకోవాలి అని అపేక్షిస్తున్నా ఇది ఒక ప్రధానమైన సరియైన జవాబును కోరే ప్రశ్న .దాదాపు ప్రపంచములోని ప్రతి ఒక్క మత తత్వ శాస్త్రము అంతా కూడా మానవ ప్రవర్తన మరియు ‘‘రక్షణ’’ సంపాదించు కొనుటకు కావలసిన సమమైన ప్రవర్తనను నెరవేర్చుటను గూర్చిమాత్రమే క్రైస్తవ్యము ప్రత్యేకమైనది. ఇదిఅంతా యేసుక్రీస్తుమరియు ఆయన కార్యములను గూర్చినది. క్రైస్తవరక్షణ మానవ క్రియలద్వారా కాదు ,యేసు నందు విశ్వాసము ద్వారా మాత్రమే.

‘‘యేసు’’ అనేపేరుకు అర్థం ‘‘ దేవుని రక్షణ’’ లేక ‘‘దేవుడు రక్షణయైయున్నాడు’’ మరియు ఇది వివిధ బాషలలో వివిధరకములుగా తెలియజేయబడినది. బైబిల్ మూల బాషలలో ( హెబ్రీ మరియు గ్రీకు) ఇదే అర్థముతో కూడిన హెబ్రీపేరు యాషువా (లేక జోషువా) మరియు గ్రీకులోయేసు ప్రభువు యొక్క అభిషక్తుడు అను అర్థముగల హెబ్రీ మెస్సయ్యకు అదేవిధమైన గ్రీకు రూపము క్రిస్తోస్ (లేక క్రీస్తు), ‘‘యేసు’’ ఒక మానవునికి పెట్టబడిన వ్యక్తిగత పేరు.చాలామంది ప్రజలకు ఈ పేరు పెట్ట బడుతుంది,కాని ప్రత్యేకముగా బైబిల్నందు వివరింప బడిన వాడు క్రీస్తు ఒక్కడు మాత్రమే ‘‘ క్రీస్తు’’ అనేది ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మక పదవికి సంబంధించిన పేరు .కావున యేసుక్రీస్తు ‘‘ దేవుని రక్షణ,ప్రభువుయొక్క అభిషేకింప బడినవాడు ’’ ‘‘ ప్రభువు యొక్క అభిషేకింపబడినవాడు ’’ ( లేక క్రీస్తు ) వ్యక్తి గతముగా దేవుని యొద్ద నుండి దేవుడుగా మానవరూపములో పంపబడినట్లుగా బైబిల్ వివరిస్తుంది.మానవజీవిత ప్రవర్తనలో దేవుని ఆవశ్యకతలను సంపూర్ణముగా నెరవేర్చు,సిలువపైతన మరణము (పాపికారణముచేత శపింపబడినగుర్తుగా) ద్వారా ధర్మశాస్త్రమును నెరవేర్చుటలోని ప్రతిమానవుని తప్పిదములకై (పాపము) అపరాధ రుసుమును చెల్లించు,తన పునరుత్థానము ద్వారా నిత్య జీవము అనే బహుమతిని ఉచితముగా ఇచ్చు (మరణమునుండి నిత్యజీవములోనికి మూడవదినమున తిరిగి చేచుటను బట్టి ) మానవ రూపములోని దేవుడు క్రీస్తు .I కొరింథి 15:1-4 చూడండి పాపశాసమునుండి మానవజాతిని విమోచించుటకు అవసరమైన ప్రతి విషయమును నెరవేర్చ గలిగిన యేసు ప్రతివ్యక్తి కొరకు నియ మింప బడిన న్యాయాధిపతి.

బైబిల్లోని ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక 2:5-7 లో క్రీస్తు యొక్క స్వభావము మరియు వ్యక్తిత్వమును గూర్చి చాలా సంగ్రహముగా వివరించ బడినది. ఆయన దేవ-మానవుడు (పూర్తిగా దేవుడు యరియు అదేసమయములో పూర్తిగా మానవుడు), మరియు సృష్టి కర్తమైన దేవునికి,సృజింప బడిన మానవ జాతికి మధ్య వారధిగా ఉండే అర్హతగల ఒకే ఒక్కడు .

**ఉపోద్ఘాతము :-**

యేసుక్రీస్తులోని నూతన విశ్వాసులు క్రైస్తవుడుగా వుండుట అంటే ఏమిటో తెలిసికొనుటకు సహకరించుటకై ఈ బైబిల్ భాగములను సూచిస్తూ క్రైస్తవ విశ్వాసము యొక్క వివిధమైన ముఖ్యసంగతులను అర్థం చేసుకోవడానికి మీకు సహకరిస్తుంది. వీటిని నీవు సొంతగా చదవుకునే సమయములోనైనా (భక్తి కలిగించు మార్గదర్శిగా ) ఈ పాఠలద్వారా మొట్టమొదటిసారి నిన్ను నడిపించడానికి బైబిల్‌ను అర్థంచేసుకోగల,అనుభవముగల ఒక క్రైస్తవుని సహాయము నీకు ప్రాముఖ్యము ఇది మీ నాయకునిద్వారా ఒకని నుండి ఒకనికి లేక ఒక చిన్న గుంపులో భాగమైయుండవచ్చు.నీవు స్వేచ్ఛగా ప్రశ్నలు అడిగి బైబిల్ నుండి ఇవ్వబడిన సమాధానములు పొందుటకు ఎదురు చూడవలెను అయినప్పటికి, ఈ పాఠములకు వెలుపల విశాంతలో నీవు ప్రశ్నలు కలిగియుండవచ్చు వాటిని సమాధానములు కనుగొనుటకు నీకు చాలా సమయం పడుతుంది.క్రమముగా బైబిల్ చదువుటతో పాటు వీటినికూడ మీతో వుంచుకొని నిర్ణయించుకొనిన సమయములలో చదువుచూ వాటిని ఉపయోగించు కొందురని ఈపాఠములను మీకు అందించిన పరిచర్యనమ్ముతుంది.

ముఖ్మముగా వీటిని నీజీవితంలో ఎలా ఉపయోగించుకోవాలో ఆయనతో నీ బాంధవ్యమును వృద్ధిచేసుకొనుటకు ఇవి ఎలా నీకు సహాయపడగలవో తెలియపరచుమని నీ సృష్టికర్త,ప్రభువునకుదేవుని అడుగుచూ, ప్రతి అంశమును ప్రార్థనతో ప్రారంభించండి. ప్రతి ఒక్క అంశము లోని అన్ని విషయములను మరలా మరలా యోచించూ బైబిల్ భాగములపై ధ్యానించండి అప్పుడు ఆవచనములను అవిబోధించే సత్యాలను గూర్చి మాట్లాడు కొనండి లేక తర్కించు కొనండి.ప్రతి వచన దండాన్వయము చేత ప్రజలు వారు గ్రహించిన దానిని చూపించగలగాలి. ( ప్రతివచనాన్ని దాని అర్థం మారకుండా వేరే పదాలను ఉపమోగించి తిరిగి చెప్పడం). ప్రతి ముఖ్య పదము యొక్క అర్థమేమిటో నీవు నిశ్చయముగా తెలుసుకోవాలి.ముఖ్యంగా పెద్ద అక్షరాలలోని వచనములను నీవు పూర్తిగా అర్థం చేసుకోవాలి. పాల్గొన్న ప్రతివ్యక్తి ఒక వచనము నుండి తలెత్తిన వారి ప్రశ్నలకు జవాబులు నిశ్చయముగా తెలుసుకోవాలి. అన్ని వచనలములు ప్రత్యేకముగా వేరు చేసి కాకుండా బైబిల్‌లో దానిముందు వెనుకల గల సందర్భముతో కలిపి చదివి అర్థంచేసుకోవాలి.వెంటనే వున్న సందర్భ పూర్తి భాగములో ఏదైతే స్ఫురిస్తుందో అదేఆవచనము యొక్క అర్థము .కనీసం క్రిందిగీతగీయబడినవచనముల నైనా కంఠస్తము చేయునట్లు ప్రజలను ఉత్సాహపర్చాలి.ప్రతి వ్యక్తి పాఠములో ఇవ్వబడిన వాటిని వారి సొంత జీవితంలో తప్పక అన్వయించుకోగలగాలి.ఎవరైనా తమ సొంత అన్వయములో కొన్ని ప్రాథమిక సూత్రాలను కలుపుకొన్నా ఫర్వాలేదు.ఎట్లయినమా ప్రతి వ్యక్తి ఇవ్వబడిన వాటి అన్వయమును అర్థంచేసుకోగల నిశ్చయత కలిగియుండాలి.

**సూచన** :ప్రతి పాఠ్యాంశమును సూచించు బైబిల్ వచనములు ఇవ్వబడినవాటికంటే చాలా ఎక్కువ వున్నవి. ఇవ్వబడిన వచనములు కేవలము సంభాషణా ఉద్దేశ్యములకు సరిపోయినవిగా నిర్ణయించబడినవి.

1.రక్షణ ( పాపము మరియు దాని ఫలితాలనుండి విమోచన)

వచనములు : యోహాను1:12-13; <u>యోహాను 3:16</u>; రోమా 5:8;

I కొరింథి 15:3- 4; ఎఫెసీ 2:8-9; ఫిలిప్పీ 2:5-8 ముఖ్యపదములు: యేసుక్రీస్తు, రక్షణ, దేవుని పిల్లలగుట. నిత్యజీవము, విశ్వాసము.

అన్వయము : - మనసృష్టికర్త, దేవునితో మనము శాశ్వత సహవాసము కలిగియుంటాము.ఎందు కనగా పాపమువలన ఆయనతో మనకున్న సంబంధబాంధవ్యాలను అడ్డుకొంటున్న ఆటంకాలను యేసు తీసివేసాడు. యేసు మానవరూపంలో వున్న దేవుడు, లోపము లేని జీవితమును జీవించుట చేత దేవునికి వుండవలసినవాటి నన్నింటిని సంపూర్తి చేసాడు, సిలువపై ఆయన మరణంద్వారా మనపాపములకొరకు వెలచెల్లించాడు,మరియు ఆయన పునరుత్థానము ద్వారా పాపమును జయించి మనలను తన నిత్య జీవములో ప్రవేశపెట్టాడు. మనము దీనిని సులభంగా మన హృదయాలలో (సత్యముగా అంగీకరించి) నమ్మవలసిన అవసరంవుంది.రక్షణ మన సొంత మంచి క్రియల ఫలితముగాక దేవుని ఉచిత బహుమతి అని మనకు తప్పక స్పష్ట మౌచున్నది. ఇదేకృపగా తెలియ పర్చబడినది. (ఆయన పునరుత్థాన నిజమునిర్వివాదాంశము, బైబిల్ ద్వారా మాత్రమేకాక బైబిల్‌కు వేరైన అనేక మూలాధానముల చేత ధ్రువీకరించబడినది. పునరుత్థానము సత్యము కాకపోయినట్లయితే క్రొత్త నిబంధన వ్రాయబడుటకు కారణమేలేదు).

2. నిశ్చయత (సందేహములనుండి స్వేచ్ఛగా వుండగల నిశ్చయత)

**వచనములు** : యోహాను 10:27-29, రోమా 8:38-39; ఎఫెసీ 1:7

**<u>ఫిలిప్పీ 1:6</u>** ; I పేతురు 1:5; యోహాను 5:13

**<u>ముఖ్యపదములు</u>** : నమ్మకమైన, పూర్తిచేయు, విమోచన,క్షమాపణ, కృప,నమ్మకము,ఎప్పటికినశించరు.

**అన్వయము** : మన రక్షణ మొత్తంగా యేసుక్రీస్తు కార్యము పైనే ఆధారపడివుండటంవలన,మనంచేసేది లేక చెప్పేది ఏదీ కూడా ఆయన కార్యమును మార్చలేదు .ఆయన నాజీవితములో ఒక భాగమైయున్నాడు మరియు నన్నెప్పటికిని విడువడు.క్రీస్తులో నేను నిత్యము భద్రముగావున్నాను.ఏ మనుష్యుడుకూడా నాలోని ఆయన రక్షణ కార్యమును జయించలేడు.

3. ప్రభువు ( విధేయతను మననుండి కోరుతూ ఆ మార్గములో మనలను నడిపించే అధికారమును ఉపయోగించు; యజమాని అధికారమును ఉపయోగించు )

**వచనములు** : <u>కీర్తన 37:4-5</u> ; మత్తయి 6:33; మత్తయి 22:3238; లూకా 6:46;యోహా 15:5; I కొరింథీ 6:19-20

ముఖ్యపదములు : క్రొత్త యాజమాన్యము, విధేయత, ప్రాధాన్యతలు ,వేలులు, అప్పగించుకొను,నమ్మకము.

**అన్వయము:** క్రీస్తు ఆత్మనాలో  నివశించుచున్నందువలన,నా జీవితములోని ప్రతి స్థితియందు ఆయన చిత్తమును నేనేరుగుదును .నా జీవితమునకు ఆయన చిత్తము మంచిది మరియు సంపూర్ణమైనది అనినేను నమ్మవలసిన అవసరతవుంది.నాపట్ల ఆయన ప్రేమ చేత దీనిని నేను తెలుసుకొన్నాను. నేను ఆయన చిత్తము తెలిసికొన్నపుడు, ఆయన చిత్తమును చేయాలనే ఆశ పడుచున్నాను.నా మీద ఆయన అధికారమునునేను అంగీకరించుచున్నాను. ఆయన నా ప్రభువు సిలువపైన ఆయన రక్తము ద్వారా నన్ను కొన్నాడు.

4. బైబిలు దేవుని వాక్య(గ్రంధాలయము)

**వచనములు :** కీర్తన 1:1-2; కీర్తన 119 :105; కీర్తన 119:130;

కీర్తన 119 :165 ;  II తిమోతి 3:15-16; <u>యకోబు 1:22</u>

**<u>ముఖ్యపదములు</u>** : ధర్మశాస్త్రము ; వెలుగు (దీపము), తెలివిగల, దేవుని శ్వాస ( గాలిని లోనికి పోల్చు), వివేకము/ జ్ఞానము .

అన్వయము: బైబిలు మనకివ్వబడిన దేవుని మాట.దాని నియమములద్వారా ఆయన చిత్తమును మనకు తెలియపరచును. ఇది పూర్తిగా సత్యము మరియు మానవఅన్ని తత్వజ్ఞానములకు విరుద్ధమైన సత్యప్రమాణము .ఇది మనము చదువుటకు మరియు మన బ్రతుకులలో ప్రమాణముగా స్వీకరించుటకు యోగ్యమైనది. (బైబిలు సత్యము మానవుల యొక్క అన్ని రచనల కంటే పై భాగమున వున్నది. ఇదిచారిత్రకంగా సత్యమని ,విజ్ఞానశాస్త్రంద్వారా సత్యమని, పురావస్తుశాస్త్రంద్వారా సత్యమని వీటన్నింటి ద్వారా ప్రతిముఖ్య విషయము నిరూపించి చూపించ బడినది. అయినప్పటికి, బైబిలు ప్రవచనములు మరియు షరతులతో కూడిన వాగ్దానములు రెండింటిని కలిగియున్నది. ఈ నిజమైన ప్రవచనాలు గడచిన చరిత్రలో నెరవేర్చ బడి ప్రతి ఒక్క విషయమును సంపూర్తి చేయడం బైబిలు యొక్క అసమాన సత్య స్వభావమును తెలియజేస్తుంది. షరతులతో కూడిన వాగ్ధానములు లెక్కించలేనంత మంది విశ్వాసులద్వారా వారికాలములో షరతులను నెరవేరుస్తూ ప్రవర్తించుటద్వారా వాగ్దానములునెరవేర్చ బడినవని ఋజువుచేయబడినది.)

. ప్రార్థన  (దేవునితో సమాచారసంబంధము)

వచనములు : యిర్మీయా 33:3 ; మత్తయి 7:7; **<u>యోహాను 16:24 ;</u>**

ఎఫెసీ 3:20; Iయోహెూ 3:21-22; Iయోహా 5:14-15.

<u>ముఖ్యపదములు</u> : నానామములో ,పూర్తిగా ,జవాబు, విను .

అన్వయము : ప్రార్థన దేవునితో మాట్లాడంమాత్రమే కాదు ,మన విన్నపము లను ఇంతకు ముందే తెలిసిన వానికి తెలియజేయుట అనగా దేవుని మాటను మొదటి ఆలకించి మరియు మన విశ్వాసము వాడుకపరచడం ద్వారా ఆయన చిత్తమును తిరిగి ఆయనకు తెలియజేయవలసియున్నది.ప్రార్థనలోని విన్నపభాగముకంటే శ్రద్ధగా విను భాగము చాలా ముఖ్యమైనది. యేసునామములో ప్రార్థించడం అనగా క్రీస్తుయొక్క అధికారము మరియు శక్తిని బట్టి మనము ప్రార్థించుచున్నాము,మన సొంత యిష్ట ప్రకారముకాదు.

ఆయన చిత్తను బట్టి ( తర్కించి చూస్తే,మనముదేవుని అధికారము మరియు చిత్తము ప్రకారము ప్రార్థిస్తే, మనప్రార్థనకు జవాబు ఇవ్వబడుననే దృఢమైన నమ్మకము మనకు కలుగుతుంది.

6. పరిశుద్ధాత్మ నివాసము (దేవునిఆత్మమన ఆత్మను ముద్రించి మనలో నివసించుట)

వచనములు : యోహాను 3:8 ; యోహాను 14:26; రోమా 8:14-17

రోమా 8:26; I కొరింధి 3:16

ముఖ్యపదములు : దేవుని ఆలయము ; హితముచెప్పవాడు ; బోధకుడు , గుర్తుచేయు; ఆత్మద్వారా జన్మించుట, దేవుని కుమారులు .

అన్వయము: దేవుడు సర్వంతర్యామి ప్రతివిషయము ఆయనలోనే వున్నది, పాపమువలన మనము ఆయన నుండి వేరు చేయ బడియున్నాము .క్రీస్తు నందలి విశ్వాసిగా, మనము తిరిగి దేవునినుండి ఎప్పటికీ వేరుచేయబడకుండునట్లు పరిశుద్ధాత్ముడు మనలో ప్రవేశించి ఆయనే మన ఆత్మలకు ముద్రవేయును . అంతేగాక మనలో ఆయన ఉనికి దేవుడు తన చిత్తమును నేరుగా మన హృదయాలకు తెలియజేయుటకు, ఆయన వివేకమును మనకు బోధించుటకు మరియు మన జీవితాలకు దారి చూపుటకు సమ్మతించును పరిశుద్ధాత్మద్వారా దేవునితో ఈ సంబందమును మనము కాపాడుకొనవలెను (ఏదైతే మనము క్రీస్తులో కలిగి యున్నామో) మరియు మనలోని ఆయన పరిశుద్ధతను గుర్తించాలి. అందువల్ల మనము మన జీవితాలను ఆయనకు అర్పించి, ఆయనను ఆరాధించే వైఖరి కలిగి జీవిస్తాము.

7. సాక్షి (ఏదైతే సత్యమనిమనకుతెలుసో దానిని గూర్చి సాక్ష్య మిచ్చుట)

**వచనములు :** మత్తయి 4:19; మత్తయి 5:16, అపో.కా. 1:8 , అపో.కా 4:20;

అపో.కా .16:31; II కొరింధి 5:20;I పేతు రు 3:15

ముఖ్యపదములు : మనుష్యుల ఎదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి,

సమాధన మిచ్చుటకు సిద్దముగా వుండుట, నమ్మిక,రాయబారులు.

అన్వయము: మనసాక్ష్యము ద్వారా యేసుక్రీస్తును మహిమ పర్చాలి.మనసాక్ష్యము మాటలు క్రియలురెండింటిలోను మరియు తరచుగా లోకానికి ప్రతికూలముగా వుంటుంది. మన సాక్ష్యము ఎల్లప్పుడు సత్యము మై వుండాలి మరియు గౌరవముగా మర్యాదగా ఇవ్వబడాలి.

8.యేసుక్రీస్తు - ఆయన కార్యములు వ్యక్తిత్వము

( యేసు మానవరూపములోని దేవుడు; దేవుని అభిషక్తుడు)

వచనములు : యోహాను 1:1-3; యోహాను 1:14 ; రోమా 1:3-4 ; కొలస్సీ 2:9-10

I తిమోతి 2:5-6; తీతు 2:13-14; హెబ్రి 1:3

ముఖ్యపదములు : విమోచించు,శుద్ధిచేయు, దేవుని ప్రత్యక్షత, మధ్యవర్తి, వెలయిచ్చి విడిపించు,రక్షకుడు.

అన్వయము : యేసుక్రీస్తుఎవరు ? ఆయన మనకొరకు ఏమిచేసాడు ? మనము అడుగుతాము .సమాధానము ప్రతివిషయము దేవునితో సంబంధముకలిగియుండవలసిన అవసరమున్నది. పరిశుద్ధ దేవుని సముఖములో వుండుటకు మనము మన ఆలోచనలలోను క్రియలలోను అపరి శుద్ధులము. యేసు తన పరిపూర్ణమైన నీతి మత్వమును మన కనుగ్రహించాడు.

దేవునియెదుట మనస్థితి (దేవుడు మనలను దృష్టించు విధానము), క్రీస్తు ఆత్మమనలో నివసించుట చేతలో పములేనిదిగా చేయబడినది. మనము ఆయన మహిమలోను,శక్తిలోను తిరిగి ప్రత్యక్షమగుసమయము కొరకు ఎదురు చూడాలి. ఎందుకంటే అప్పుడు మనము నిజమైన లోపము లేని వారిగా చేయబడతాము మరియు శోధింపబడని, చెడును సహించని క్రొత్త మహిమగల దేహమును పొందుకుంటాము.

9.పరిశుద్ధాత్మ - ఆయన కార్యమలు ( మనలను మార్చుట మరియు మన ప్రతిదిన జీవితాలను లోపములేనివిగా చేయుట పరిశుద్ధాత్మ పని)

వచనములు : అపో.కా 4:3; II కొరింధి3 :18; గలతీ 5:22-26;

ఎఫెసీ 5౦18; IIతిమోతి 1:7

ముఖ్యపదములు : ఫలము , ధర్మశాస్త్రము, ఆత్మపూర్ణులు ,నడచుట, ఇంద్రియనిగ్రహము.

అన్వయము : యేసును ప్రభువుగా నమ్మిక పూర్వము మనము మనపాపములో చచ్చినవారము మరియు పాపస్వభావమునకు బానిసముగా చేయబడితిమి; నిశ్చయమైన ఆత్మీయమార్గములనుఉపయోగించు ఆత్మ నిగ్రహము లేని వారమై యున్నాము.క్రీస్తును స్వీకరించుట చేత, పరిశుద్ధాత్ముడు మన జీవితాలలో ప్రవేశించి మన ఆత్మలకు ఆయనే ముద్రవేశాడు. ఈ స్థితిలో, దేవుని చిత్తమును మన హృదయాలకు బయలు పరచుటకుఆత్మపనిచేస్తుంది మరియు క్రీస్తు ప్రేమ వలన దేవుని చిత్తానికివిధేయులమై నడచుకొనునట్లు మనలను ప్రభావితం చేస్తుంది.ఫలితముగా , మన ప్రతిదిన ప్రవర్తన మారుతుంది మరియు కార్యసిద్ధి కలిగిస్తూ అధికమై, అధికమై క్రీస్తును పోలినదిగ అవుతుంది పూర్వమున్న దురభ్యాసములను మనము స్వతంత్రులుగా చేయబడినాము మరియు దైవమర్యాద గల జీవితము జీవించే స్వేచ్ఛలోనికి కొనిపో బడుచున్నాము.

10. దేవుని నమ్ముట (మరకొరకైన దేవుని చిత్తము మరియు ఉద్దేశ్యముమంచివనే నమ్మిక కలిగియుండుట )

వచనములు : కీర్తన 25: 14; కీర్తన 33 :18; <u>కీర్తన 34:7-9 ;</u>

కీర్తన 145 : 19; సామి 1:7; సామి 4: 22-24;సామి 9:10

<u>ముఖ్యపదములు</u> : భయము ,విముక్తి, ఆశలనునెరవేర్చు, తెలివిగల .

11.శిష్యత్వము (చిత్తమునకు,స్వభావమునకుఅనుగుణంగా నేర్చుకొనుపద్ధతి, మరియువేరొకదానిని సాధన చేయ)

12. విధేయత (సూచనలను ఇష్టపూర్వకంగా ,కచ్చితముగా త్వరగా కొనసాగించుట)

వచనములు: ద్వితీయోకాం. 6:5-6; ప్రసంగి 12:13; లూకా 6:46;

యోహా 14:21: I యోహా 5:3

<u>ముఖ్యపదములు</u>:నేను ఏమిచెప్పానో అదిచేయుము; ప్రేమ; భారమైనదికాదు; ఆయన ఏమి ఆజ్ఞాపించాడో అదిచేయుము.

13.సంఘము (యేసుక్రీస్తు నందలి రక్షిత విశ్వాసము లోపాలు గల వారందరితో కూడిన సమూహము)

వచనములు :మత్తయి 18:20 ; యోహా 13: 34-35; అపో.కా. 2:42?

గలతీ 6:2; ఎఫెసీ 4:11-13; హెబ్రి 10:24-25

ముఖ్యపదములు : సమాజముగా కూడుకొనుట,ప్రేమగల, క్రీస్తు శరీరము, ఐక్యత,ఒకొనినొకరు ప్రేమించుకొనుట,నా శిష్యులు.

14. సాతాను,శోధకుడు (విశ్వాసులందరి ఆధ్యాత్మిక శత్రువు మరియు పాపమునకు అంతమమూలము)

వచనములు: మత్తయి 26:41 ; లూకా 4:1-2; I పేతురు 5:8

ముఖ్యపదములు: శోధన / శోధింపబడుట, శత్రువు, దెయ్యము, సాతాను.

15. జయము (నీ శత్రువుపైన వ్యాపించియున్న)

వచనములు: కీర్తన 119:11; I కొరింథి 10:13; II కొరింథి 2:14;

గలతి 5:16;I యోహా 4:4 ; I యోహా 5:3 -4

<u>ముఖ్యపదములు:</u> ఓడించు/ ఓడించువాడు; ఆత్మవలనజీవించు , విజయోత్సవము; నీవాక్యమునాహృదయములో దాచుకొనుపాపముచేయక.

16. దేవుని క్షమాపణ ( సంబంధమును తిరిగి ఏర్పరచుటకొరకు శిక్ష లేక ఫలమును ప్రక్క పెట్టుట)

వచనములు : కీర్తన 32:5, కీర్తన 103 : 12; సామి 28:13 ; హెబ్రి 4:15-16

<u>I యోహా 1:9 ;</u> I యోహా 2:1

<u>ముఖ్యపదములు</u> : మన పాపమును తొలగించుట ,కృప, ఒప్పుకొను,పాపమునుత్యజించు/ పశ్చాతాపపడు.

17. స్తుతించు మరియు కృతజ్ఞతలు చెల్లించు ( గౌరవించు, మహిమ తెచ్చు,మరియుకృతజ్ఞత తెలియజేయు)

వచనములు : కీర్తన 50: 23; కీర్తన 69 : 30-31; కీర్తన 106 : 1:కీర్తన 107 :8;

ఫిలిప్పీ 4:6 ; I <u>థెస్సలో 5: 16-18</u>

<u>ముఖ్యపదములు</u> : ప్రభువును స్తుతించు , త్యాగముచేయు ప్రభువును గౌరవించు, కృతజ్ఞతలు చెల్లించుట ద్వారా ఆయనను మహిమ పర్చు చిత్తము ,పరిస్తితులు

18. త్రోవచూపు ( జ్ఞానమార్గమును చూపించు )

వచనములు : కీర్తన 25 : 4- 9; కీర్తన 32 : 8; కీర్తన 143 :8;

సామి 3:5-6; యెషయా 58:11

<u>ముఖ్యపదములు :</u> నమ్మకము, తెలివి,సూచన ,బోధ, సత్యమందు త్రోవచూపు, సరాళమైన త్రోవలు.

19. కష్టకాలము (పరీక్షించుటమరియు కష్ట పరిస్థితులు )

వచనములు : యోబు 1:21 ; యోబు 23 :10; రోమా 5:3-4 ; రోమా 8:28;

II కొరింథి 4:8-17; యాకోబు 1:2-4

<u>ముఖ్యపదములు</u> : కృశించు, కలవరపెట్టబడిన, హింసింపబడిన , విచారణలు ,నిబ్బరముకలిగియుండుము,సంతోషముతోనిండిన, నమ్మిక

20. క్రమశిక్షణ (చెడు ప్రవర్తననను  సరిదిద్దుకొనుట)

<u>వచనములు</u> : యోబు 5:17;కీర్తన 94: 12; కీర్తన 119 :67 - 75;

సామె 3 : 11- 12, I కొరింథీ 11:31- -32, హెబ్రి 12:5-6

<u>ముఖ్యపదములు</u> : సరిచేయు, ఖండించు,న్యాయాధిపతి /తీర్పు,శిక్షవిధింపని .

21. తన్నుతాను ఉపేక్షించుకొనుట (పాపముతోనిండిన దురాశలకు వ్యతిరేకముగా ఆత్మ నిగ్రహమును సాధన చేయుట )

<u>వచనములు :</u> లూకా 9:23 ; రోమా 13: 14; I కొరింథి 9:27

గలతి 2:20 ; ఎఫెసి 4: 22-24 ; I పేతురు 2:11

<u>ముఖ్యపదములు</u> : వదలుకొని ,సిలువ , విసర్జించి.

22. దాతృత్వము (అవసరతలకొరకు స్వచ్ఛందముగా ఇచ్చుట )

<u>వచనములు :</u> I దినవృత్తా  29:14 ; సామె 3:9- 10; సామె <u>11:24-25</u>

లూకా 6:38 , అపొ .కా . 20:35 ; II కొరింథి 9:6-7

<u>ముఖ్యపదములు</u> : ఇచ్చు, నాటుట మరియు కోయుట , ఉత్సాహముగా ఇచ్చువాడు,స్వచ్ఛందంగా ఇచ్చు, తిరిగి అభివృద్ధిపొందు.

23. దేవుని దైవిక శ్రద్ధ ( మనపైన దేవుని కాపుదల ,మన అవసరతులను తీరుస్తూ మరియు అంతిమముగా మనకు విడుదల నిస్తూ )

<u>వచనములు</u> : కీర్తన 34:19,కీర్తన 55ం 22; యెషయా 41:10

యెషయా 43 :2 ; మత్తయి 11:28-29;I  పేతు5:7

<u>ముఖ్యపదములు :</u> శ్రద్ధ ,పారద్రోలు, చింత , భయపడవద్దు ,నేను మీతో వున్నాను,విశ్రాంతి.

24. ప్రేమ (నీ కంటే ముందుగా ఇతరుల  అవసరతలలో శ్రద్ధ కలిగియుండుట)

<u>వచనములు</u> : యోహా 13:34, రోమా 12:9-10 ; ఎఫెసీ 4:2-3

కొలస్సీ 3:14; 1 యోహాను 3:14- 18

<u>ముఖ్యపదములు</u>: ప్రేమ,చెడునుద్వేషించు,మంచికి అంటుకట్ట బడియుండు,ప్రేమగల ,గౌరవము, ఐక్యత,క్రియలు.

25. అణకువ ( గౌరమును కోరుకొనక లేక తనను తాను గుర్తించుట )

<u>వచనములు</u>  : సామె 13: 10; సామె 16: 18; సామె 22:4; సామె 29:23 యెషయా 66:2,లూకా 14: 11; యాకోబు 4:6-10

<u>ముఖ్యపదములు</u> : వినయముగల , గర్వము,పొగడు ,గైరవము, దీనత్వము/ ఆత్మలో తక్కువ

26. యోగ్యత ( సత్యములో ప్రవర్తించుట మరియు సాక్ష్యమిచ్చుట ; నమ్మదగియుండుట)

<u>వచనములు</u> : సామె 11 :1-3 ; సామె 12: 13-17; రోమా 12:17

II కొరింథి  4:2 ; II కొరింథి 8:21, కొలస్సీ 3:9

<u>ముఖ్యపదములు</u> : న్యాయమైన ,సరియైన , అబద్ధమాడవద్దు, సత్యము/సత్యముతో నిండిన, వంచనను ద్వేషించు .

27. మనహృదయములు (మానవ నిర్ణయములకు పీఠము)

<u>వచనములు :</u>కీర్తన 44 : 20-21 ;కీర్తన 51:10; కీర్తన <u>139:23-24</u>

<u>ముఖ్యపదములు :</u> గుర్తించు, శుద్దమైన, మోసముతో నిండిన, జీవపు ఊట,స్థిరమైన ఆత్మ.

28 మన భాషలు (మనమాటకు అవయవము)

<u>వచనములు :</u> సామి 12 : 18-25? సామి 13 :3; సామి 21 :23

29. ఇతరులను క్షమించుట (సంబంధమును తిరిగిఏర్పరచుట కొరకు శిక్ష లేక ఫలమును ప్రక్కకు పెట్టుట )

<u>వచనములు :</u> మత్తయి 18: 21-22 ; మార్కు 11:25 ; లూకా 6:37

లూకా 23 :34 ; <u>ఎఫెసీ 4:32</u> ,కొలస్సీ 3:13

<u>ముఖ్యపదములు :</u> క్షమించు, కరుణగల ,దయ , ఒకనినొకరు సహించుట, న్యాయాధిపతి.

30.సరియైన దృక్పథము ( విషయములను వాక్య సత్యముతో పరిశీలించి తీర్పుతీర్చుట )

<u>వచనములు :</u> యోహా 14: 1-3 ; ఫిలిప్పీ 3:20; కొలస్సీ 3:4-5

తీతు 2:12-13 ; I యోహా 2:28, I యోహా 3:2-3

<u>ముఖ్యపదములు</u> : ఆత్మ నిగ్రహము ,పరలోక పౌరసత్వము ,లోకసంబంధమైన మోహములకు మరియు దైవభక్తి లేని స్తితికి ‘‘లేదు ’’ అని చెప్పుట .